విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 సంచిక : 330 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ బుధవారం 22 ఏప్రిల్ 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## రాత్రి హత్యలు.. తెల్లారాక శవాల దగ్గర మొసలి కన్నీళ్లు

- ఇదీ వైకాపా నైజం
- హత్యా రాజకీయాలకు అడ్డాగా జగన్ పార్టీ
- వారి రక్తచరిత్రలో నాడు వివేకా.. నేడు పెద్దదస్తగిరి బలి
- ఎంపీ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి దస్తగిరి ఆప్తమిత్రుడు
- ఆయన వద్ద లభించిన పత్రాలే వైకాపా అగ్రనేతల బినామీ
- వ్యవహారాలకు నిదర్శనం
- గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారథి ధ్వజం



హత్యకు గురైన పెద్ద దస్తగిరితో తమ కు సంబంధం లేదంటూ కడప వైకా పా నేతలు చెప్పేవన్నీ పచ్చి అబ ద్ధాలని, వారి ఫొటోలు, ఆర్థిక లావా దేవీలే అందుకు సాక్ష్యాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. 'వైకాపా కేవలం రాజకీయ పార్టీ కాదు,


వివరాలు 2లో..




## ప్రధాని మోదీ ఒక 'ఉగ్రవాది'

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు
- "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు?


వివరాలు 2లో..


## నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకే

- గెజిట్ నోటిఫికేషన్ జారీ
- ప్రభుత్వ ఉద్యోగుల స్థానికతపై మార్పులు
- 26 జిల్లాలు, 6 జోన్‌లు, 2 మల్టీజోన్‌లతో కొత్త కేడర్ వ్యవస్థ
- నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకు ప్రాధాన్యం
- అమల్లోకి లోకల్ కేడర్ వ్యవస్థ



అమరావతి

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల స్థానికత విధానంలో కీలక మార్పులు జరిగాయి. 26 జిల్లాలు, 6 జోన్‌లు, 2 మల్టీజోన్‌లతో కొత్త కేడర్ వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకు ప్రాధాన్యం కల్పిస్తూ అవకాశాల పంపిణీకి కొత్త దిశను నిర్దేశించింది. జిల్లా నుంచి మల్టీజోన్ స్థాయి వరకు స్పష్టమైన విభజనతో నియామకాలు, బదిలీల్లో పారదర్శకతకు బాటలు పరిచింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలకు సంబంధించి ఇప్పటి వరకు అమల్లో ఉన్న జోన్‌ల విధానాన్ని


వివరాలు 2లో..




## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

- ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని
- బంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వెల్లడి
- "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది
- కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది.
- అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం

- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం



అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

**రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?**


మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

"సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**తమిళనాడుకు గత వైభవమేదీ?**

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా


వివరాలు 2లో..

## ఇరాన్ వార్ ఎఫెక్ట్.. భారత్‌లో తగ్గిన ఎరువుల ఉత్పత్తి

- నేచురల్ గ్యాస్ ద్వారా ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు
- భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది

## తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఏప్రిల్ 23న ఉదయం 7 గంటలకు ప్రారంభంకానున్న పోలింగ్
- మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- తమిళనాడులో ఓటు హక్కు వినియోగించుకోనున్న 5.67 కోట్ల మంది ప్రజలు


వివరాలు 2లో..




## సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రులు

- అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన
- సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రుల బృందం పర్యటన
- ఆ దేశ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ
- అనంతరం అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన



అమరావతి

సింగపూర్ పర్యటనలో భాగంగా మంత్రుల బృందం ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ అయింది. రెండు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న స్నేహ, ఆర్థిక భాగస్వామ్యంతోపాటు పలు రంగాల్లో సహకారంపైనా చర్చించారు. అనంతరం సింగపూర్‌లో అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్‌ను మంత్రుల బృందం సందర్శించింది. ఆ దేశ సామాజిక నిర్మాణం, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై అక్కడి అధికారులు రాష్ట్ర బృందానికి ప్రజెంటేషన్ ఇచ్చారు. 7 రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరుకున్న మంత్రులు మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ


వివరాలు 2లో..




## మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ముందస్తు ప్రకటించినట్లు ఏప్రిల్ 22తో ఇరాన్‌పై అమెరికా కాల్పుల విమరణ ఒప్పందం ముగియనుంది
- పశ్చిమాసియా యుద్ధ చర్చల్లో అమెరికా స్థానం బలంగా ఉంది
- ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం లేదు.


వివరాలు 2లో..

# ప్రధాని మోదీ ఒక 'ఉగ్రవాది'

ప్రధాని నరేంద్ర మోదీని ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. అయితే దీనిపై వెంటనే స్పందించిన ఆయన, తాను ఆ ఉద్దేశంతో అనలేదని, ప్రధాని మోదీ ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు (టెర్రరైజింగ్) గురిచేస్తున్నారనే అర్థంలో అన్నానని వివరణ ఇచ్చారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీతో ఏఐఏడీఎంకే పొత్తుపెట్టుకోవడాన్ని ప్రశ్నిస్తూ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు? ఆయన ఒక ఉగ్రవాది. ఆయన పార్టీకి సమానత్వం, న్యాయంపై నమ్మకం లేదు. అలాంటివారితో వీరు చేతులు కలపడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే. అన్నాదురై, కామరాజ్?, పెరియార్?, కలైంజ్ఞర్ (కరుణానిధి), బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను నీరుగార్చడమే. కాంగ్రెస్–డీఎంకే కూటమి సంక్షేమం, సమగ్ర వృద్ధి, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలను అందిస్తూనే ఉంటుంది" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఓడించడం ద్వారా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయని ప్రధాని మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆరోపించిన నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే దీనిపై రాజకీయ దుమారం చెలరేగడంతో ఖర్గే వివరణ ఇచ్చారు. "లేదు, లేదు. ఆయన (ప్రధాని మోదీ) ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తుంటారు. నేను ఆయనను ఉగ్రవాది అని ఎప్పుడూ అనలేదు. నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, మోదీ ఎప్పుడూ బెదిరిస్తూ ఉంటారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నాయి. ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజనను కూడా ఆయన తన చేతుల్లోకి తీసుకోవాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన అందరినీ భయపెడుతున్నారని నేను అన్నాను. అంతేకానీ నేను ఆయనను ఉగ్రవాది అని అనలేదు."

**బీజేపీ ఫైర్**

ఖర్గే వివరణ ఇచ్చినప్పటికీ బీజేపీ మాత్రం ఆయనపై విమర్శలు ఆపలేదు. పైగా కాంగ్రెస్ పార్టీని 'అర్బన్ నక్సల్ పార్టీ' అని విమర్శించింది. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్ దేశ వ్యతిరేక శక్తుల చేతుల్లో ఉందని ఆరోపించింది. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ సైతం ఖర్గే వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాన మంత్రి మోదీని అవమానించినందుకు గాను కాంగ్రెస్? ఆయనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ ప్రమాదకరమైన ఆట ఆడుతోంది!**

మరోవైపు మహిళా రిజర్వేషన్లను నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్?)తో ముడిపెట్టడం ద్వారా బీజేపీ ఒక ప్రమాదకరమైన ఆట ఆడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడుమల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. లోకసభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని ఆయన స్వాగతించారు. మంగళవారం తమిళనాడులోని వేళచ్చేరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ బిల్లు–2026పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడానికి కేంద్రం నిరాకరించిందని ఆయన ఆరోపించారు. "2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాల పునర్విభజనతో, మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టి మోదీ సర్కార్ ప్రమాదకరమైన ఆట ఆడింది. జనాభాను విజయవంతంగా నియంత్రించిన తమిళనాడు వంటి రాష్ట్రాలను శిక్షించడమే లక్షంగా ఈ చేసింది. అందుకే ప్రతిపక్షాలు అన్నీ ఏకతాటిపైకి వచ్చాయి, ఢిల్లీలో కాంగ్రెస్ ముందుండి నడిపించగా, డీఎంకే, టీఎంసీ, ఎస్?పీ వంటి పార్టీలు భుజం భుజం కలిపి ఈ బిల్లును ఓడించాయి."

## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

బంగాల్లో తొలి విడత ఎన్నికలు సమీపించిన వేళ అధికార టీఎంసీపై విరుచుకుపడ్డారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. తాము రామమందిరం నిర్మిస్తే, మమతా బెనర్జీ సన్నిహితుడు బాబ్రీ మసీద్? నిర్మిస్తున్నాడని దుయ్యబట్టారు. బంగాల్? భారత్?లోనే అంతర్భాగమని, బాబ్రీ మసీద్ ను ఎవరు నిర్మిస్తున్నా అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని చొరబాటుదారుల రహితంగా మార్చేందుకు బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు లభించిన ఒక అవకాశమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సల్బాని, పశ్చిమ బర్ధమాన్ లోని కుల్టీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది. కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది. మేము ఈ ఇనుప నగరాన్ని దాని పూర్వ వైభవానికి తీసుకువస్తాము. అక్రమ మైనింగ్ను అరికడతాం. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని సృష్టించే స్పాంజ్ ఐరన్ ఉత్పత్తిపై సమర్థవంతమైన నిషేధాలు విధిస్తాం. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము. అర్హులైన అభ్యర్థుల నుంచి ఉద్యోగాలను దొంగిలించి, అనర్హులకు అమ్ముతున్నారు. మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే బంగాల్లో ప్రతి సంవత్సరం లక్ష మంది యువతకు మెరిట్ ఆధారిత ఉపాధి కల్పిస్తామని బీజేపీ హామీ ఇస్తోంది."

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం : అమిత్ షా**

బంగాల్ లో బీజేపీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాఅన్నారు. కుల్టీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అమిత్ షా, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఖజజని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా బంగాల్లోని పౌరులందరికీ సమానమైన చట్టపరమైన రక్షణలు, హక్కులు లభిస్తాయన్నారు. నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుందన్నారు. టీఎంసీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని వర్గాలను సంతృప్తి పరుస్తోందని విమర్శించారు. బీజేపీ మాత్రం అందరికీ న్యాయం అనే సూత్రంతో ముందుకెళ్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. "ఇక్కడ (బంగాల్) బీజేపీ సర్కార్ను ఏర్పాటు చేయండి. మేము యునిఫాం సివిల్ కోడ్ యూసీసీని తీసుకొస్తామని చెప్పడానికి ఈరోజు నేను ఇక్కడికి వచ్చాను. ఇక్కడ చాలా మంది యువకులు ఉన్నారు. కొందరు నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. కొందరు ఒక పెళ్లి మాత్రమే చేసుకుంటున్నారు. ఇది సరైనదేనా? సోదరీమణులరా చెప్పండి. ఎవరైనా నాలుగు పెళ్లిళ్లు చేసుకోవాలా? ఇక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి. అప్పుడు బంగాల్లో ఎవరూ నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు. ఎవరు చేస్తున్నారో మీకు తెలుసు కదా? నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుంది.

## తమిళనాడు, బంగాల్లో ఎన్నికల ప్రచారానికి తెర-పోలింగ్కు ఈసీ ఏర్పాట్లు

తమిళనాడు, బంగాల్లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 6 గంటల తర్వాత మూగబోయాయి. చివరి రోజు అన్ని పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బంగాల్లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆ రాష్ట్రంలో ఉన్న మొత్తం 234 శాసనసభ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది, మొత్తం 4 వేల 23 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారు 5.73 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మే 4న ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో ప్రధానంగా రెండు బలమైన కూటముల మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల బరిలో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే కూటమి అమీతుమీ తేల్చుకోనున్నాయి. వీటితో పాటు నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' కూడా తన సత్తచాటడానికి సిద్ధమైంది. తమిళనాడులో అధికార ఐవీఖ పార్టీ మొత్తంగా 164 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇందులో భాగంగా కొలత్తూరు నుంచి ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్? బరిలో ఉన్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ (చెపాక్–తిరువల్లికేణి), సెంథిల్ బాలాజీ (కోయంబత్తూరు. సౌత్) సహా ఇతర మంత్రులు పోటీ చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి నుంచి అన్నాడీఎంకే అగ్రనేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఎడప్పాడి), బీజేపీ నేతలు ఎల్. మురుగన్, తమిళిసై సౌందరరాజన్? బరిలో ఉన్నారు. విజయ్ నేతృత్వంలోని ఎఖ మొత్తం 234 స్థానాల్లో పోటీ చేస్తుండగా, విజయ్? పెరంబూర్, తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేస్తున్నారు.. బంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్లు, ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

-మొదటిపేజీ తరువాయి

ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై–బెంగళూరు–అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

**ఇప్పుడు ఏపీని చూడండి**

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

## రాత్రి హత్యలు.. తెల్లారాక శవాల దగ్గర మొసలి కన్నీళ్లు

-మొదటిపేజీ తరువాయి

అది హత్యా రాజకీయాల 'డెన్' (అడ్డా). అధికారం కోసం కార్యకర్తలను వాడుకుని, అవసరం తీరాక వారిని అడ్డు తొలగించుకోవడం ఆ పార్టీ నైజం. దస్తగిరి వద్ద లభించిన పత్రాలే వైకాపా అగ్రనేతల బినామీ వ్యవహారాల్ని స్పష్టం చేస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డి కుమారుడు రామాంజిరెడ్డి పేరుతో 30 పత్రాలు, ఆయన భార్య పేరుతో మరికొన్ని పత్రాలు లభించాయి. దస్తగిరిని చంపాల్సిన అవసరం ఎవరికి ఉందో దీన్నిబట్టే అర్థమవుతోంది' అని దుయ్యబట్టారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 'పెద్ద దస్తగిరి.. ఎంపీ అవినాష్రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డికి అత్యంత ఆప్తమిత్రుడు. తాడేపల్లి ప్యాలెస్ పెద్దలతోనూ దస్తగిరికి సన్నిహిత సంబంధాలున్నాయి. పులివెందులలో జరిగే ప్రతి రహస్య మంత్రాంగం, రాజకీయ కుట్రల్లో ఆయన పాత్ర ఉండేదని కడపలో ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. నేరచరిత్ర కలిగిన వైకాపాకు రాజకీయాల్లో ఉండే అర్హత ఉందో లేదో కేంద్ర ఎన్నికల సంఘం పునఃసమీక్షించాలి. రాష్ట్ర ప్రజలు ఇలాంటి అరాచకశక్తుల్ని తరిమికొట్టాలి' అని కోరారు.

**ఆ పరామర్శ.. అత్యంత ఘోరం**

రాత్రి హత్యలు చేయించి తెల్లవారాక వెళ్లి నివాళు లర్పించి శవాల దగ్గర మొసలి కన్నీరు కార్చడమే వైకాపా రాజకీయమని, దస్తగిరి హత్యలో ప్రధాన కుట్రదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా భౌతికకాయాన్ని సందర్శించడం అత్యంత ఘోరమని పార్థసారథి విరుచుకుపడ్డారు. 'హత్య కేసులో నిందితులే ఘటన జరిగాక నిత్యానందరెడ్డి వద్దకు వెళ్లి ఆశ్రయం పొందారని ఆధారాలు లభించాయి. దస్తగిరి కుటుంబాన్ని పరామర్శిస్తానని ప్రకటించిన జగన్.. అక్కడకు వెళ్తే వాస్తవాలు బయటపడతాయని విరమించుకున్నారు' అని పేర్కొన్నారు.

**వైకాపా పెద్దలకు తెలియకుండానే జరిగాయా?**

'వైకాపా నేతలు 2019 నుంచి 2024 వరకు పెద్ద దస్తగిరిని అడ్డుపెట్టుకుని కడపలో అమాయక ప్రజలను భయపెట్టి, చిత్రహింసలకు గురిచేసి కారుచౌకగా భూముల్ని లాక్కున్నారు. అన్నపూర్ణమ్మ ఆలయం దగ్గర వృద్ధ దంపతులను బెదిరించి భూములు లాక్కోవడం, పోలీసుశాఖ సంక్షేమానికి కేటాయించిన భూముల్ని కబ్జా చేయడం, బుగ్గవంక జలాశయం వద్ద 35 ఎకరాల భూకబ్జా, రైల్వే ఉద్యోగుల ప్లాట్ల ఆక్రమణ తదితర అరాచకాలన్నీ తాడేపల్లి పెద్దలకు తెలియకుండానే జరిగాయా? పోలీసుల సోదాల్లో దస్తగిరి ఇంట్లో దొరికిన 175కు పైగా పత్రాలే దీనికి సాక్ష్యం. వాటి విలువ ప్రాథమికంగా రూ.150 కోట్లని చెబుతున్నా.. లోతుగా పరిశీలిస్తే రూ.500 కోట్ల వరకు ఉండొచ్చు. గూడూరు వద్ద రవీంద్రనాథ్రెడ్డి కోసం దస్తగిరి ఒక విలాసవంతమైన భవనాన్ని నిర్మించిన మాట వాస్తవం కాదా? ఇప్పటికీ ఆ భవనానికి గృహప్రవేశం కూడా జరగలేదు. నిందితులకు వైకాపా నాయకుడు నిత్యానందరెడ్డి ఆశ్రయం ఇవ్వడం వెనుక ఉన్న మర్మమేంటి?' అని పార్థసారథి ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వివాదాలు ఉంటే ఎవరైనా పోలీసుస్టేషన్లకు లేదా కోర్టులకు వెళ్తారని, కానీ వైకాపా నాయకులకు మాత్రం హత్యే ఏకైక పరిష్కారమని ఆయన దుయ్యబట్టారు.

## నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకే

-మొదటిపేజీ తరువాయి

పునర్వవస్థీకరిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫై చేసింది. దీంతో ఇప్పటి వరకు అమల్లో ఉన్న పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్–1976 రద్దై కేంద్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్–2005 నిబంధనలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రంలో 26 జిల్లాల ప్రాతిపదికన కొత్త జోన్ల విధానాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవలే 2 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడంతో 28 జిల్లాలకు కొత్త గెజిట్ నోటిఫికేషన్ కోసం కేంద్రానికి మళ్లీ ప్రతిపాదన పంపనున్నారు. ఇప్పుడు జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం 26 జిల్లాలు, 6 జోన్లు, రెండు మల్టీజోన్ల స్థాయిలో లోకల్ కేడర్ వ్యవస్థ అమలులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పోస్టుల్ని 27 నెలల్లోగా ఈ కేడర్ లోకి సర్దుబాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది.

**ప్రధానమైన మార్పులు ఇవీ!**

కొత్త నిబంధనల ప్రకారం జూనియర్ అసిస్టెంట్, దానికి సమానమైన, దానికంటే తక్కువస్థాయి పోస్టులకు, ఉపాధ్యాయ పోస్టులకు జిల్లా యూనిట్గా పరిగణిస్తారు. జూనియర్ అసిస్టెంట్ కంటే పైస్థాయి నుంచి సూపరింటెండెంట్ వరకు, ఒకటో స్థాయి గెజిటెడ్ పోస్టులకు జోన్ యూనిట్ గా పరిగణిస్తారు. ఆ పైస్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు, వాటికి సమానమైన పోస్టులకు మల్టీజోన్ని లోకల్ ఏరియా లేదా కేడర్ యూనిట్గా పరిగణిస్తారు. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయి పోస్టులుగా ఉన్నవి ఇకపై మల్టీజోన్ పోస్టులుగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, ప్రత్యేక కార్యాలయాలు, సంస్థలు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు, రాజధాని ప్రాంతంలోని పోలీసు ఉద్యోగాలకు ఈ లోకల్ ఏరియా నిబంధనలు వర్తించవు.

ప్రస్తుతం జిల్లా స్థాయి నియామకాల్లో 80:20 నిష్పత్తి, జోనల్ స్థాయిలో 70:30 నిష్పత్తిలో స్థానిక, స్థానికేతర కోటా అమలు చేస్తున్నారు. ఇకపై నేరుగా చేపట్టే అన్ని స్థాయిల ఉద్యోగ -నియామకాల్లో 95 శాతం స్థానికులకు, 5 శాతం స్థానికేతరులకు కోటా ఉంటుంది. స్థానిక అభ్యర్థులు లేకపోతే 3 సంవత్సరాల వరకు పోస్టుని క్యారీ ఫార్వర్డ్ చేస్తారు. కనీసం ఒక పోస్టునైనా ఓపెన్ కేటగిరీగా ఉంచాలన్న నిబంధన ఉంది, మల్టీజోన్–1 పరిధిలో జోన్–లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు ఉంటాయి. అదే విధంగా జోన్–2లో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలు వస్తాయి. జోన్–3 పరిధిలో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉన్నాయి. మల్టీజోన్ –2 పరిధిలో జోన్–4లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు ఉన్నాయి, జోన్–6లో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలు ఉన్నాయి. జోన్–6 లో నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాలు చేరాయి..

## సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రుల

-మొదటిపేజీ తరువాయి

జనార్దన్రెడ్డిలకు విమానాశ్రయంలో అక్కడి తెలుగు అసోసియేషన్ ఘన స్వాగతం పలికింది. తర్వాత మంత్రుల బృందం సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్తో భేటీ అయింది. సింగపూర్లోని భారత హై కమిషనర్ సమక్షంలో జరిగిన సమావేశంలో భారత్––సింగపూర్ మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహ సంబంధాలు, ఆర్థిక భాగస్వామ్యం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరు దేశాల నేతలు చర్చించారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ, మౌలిక వసతులు, లాజిస్టిక్స్, పునరుత్పాదక శక్తి రంగాల్లో సహకారంపై చర్చ జరిగింది. స్మార్ట్ సిటీస్, అర్బన్ ప్లానింగ్, వ్యర్థాల నిర్వహణలో సింగపూర్ నైపుణ్య వినియోగం, నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన విద్య, శిక్షణ కార్యక్రమాలు, సిస్టిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. సింగపూర్లోని ఆధునిక పరిపాలన విధానాలు, నగరాభివృద్ధి నమూనాలు, సుస్థిర అభివృద్ధి అంశాలపై ఆ దేశ ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది. సమావేశం పూర్తి సానుకూల వాతావరణంలో జరిగిందని, భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇరాన్ వార్ ఎఫెక్ట్.. భారత్లో తగ్గిన ఎరువుల ఉత్పత్తి

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు.. భారతీయ ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. భారతీయ ఎరువుల రంగంపై యుద్ధ ప్రభావం మరీ అధికంగా ఉన్నది. కేంద్ర వాణిజ్య శాఖ రిలీజ్ చేసిన డేటా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో ఎరువుల ఉత్పత్తి సుమారు క్వార్టర్ వంతు పడిపోయినట్లు అధికారి డేటా పేర్కొన్నది. ఇండియాలో ఎరువుల ఉత్పత్తి మార్చిలో 24.6 శాతానికి పడిపోయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎరువుల తయారీలో సహజవాయువు చాలా కీలకమైంది. అయితే పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో నేచురల్ గ్యాస్ దిగుమతి క్షీణించింది. ఎరువుల ఉత్పత్తికి కీలకమైన సహజవాయువు తగ్గడంతో.. గత ఏడాదితో పోలిస్తే మార్చి నెలలో ఎరువుల ఉత్పత్తి 24.6 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. నేచురల్ గ్యాస్ ద్వారా ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు. భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది. విస్తృతమైన భారతీయ వ్యవసాయ రంగంలో యూరియాను ఎక్కువగా వినియోగిస్తుంటారు.. హోర్ముజ్ జలసంధి మూసివేయడం వల్ల ఆ మార్గం ద్వారా రావాల్సిన సహజ ఇంధన సరఫరాలు పడిపోయాయి. దీని వల్ల ఎరువుల ఉత్పత్తి కూడా గణనీయంగా తగ్గిపోయింది. ఫెర్టిలైజర్ ఉత్పత్తికి సంబంధించిన ఇన్పుట్స్ అన్నీ హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారానే ఇండియాకు వస్తుంటాయి. అయితే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్పై దాడి చేయడంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. ప్రపంచానికి అవసరమైన ఎరువుల్లో మూడో వంతు హోర్ముజ్ జలసంధి మార్గంలోనే వెళ్తుంటాయి. ఎరువులకు చెందిన ముడిసరుకుల సరఫరా దెబ్బతినడంతో.. దాని వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ఉత్పత్తిలో కూడా అసమతుల్యత రానున్నది. 140 కోట్ల భారతీయ జనాభాకు వ్యవసాయమే ముఖ్యమైంది. సుమారు 45 శాతం దేశ ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడుతారు. ఇక ఆహార ధాన్యాల ఉత్పత్తిలో యూరియాను అధికంగా వాడుతున్నారు. ప్రస్తుతం ఇరాన్ వార్లో యూరియా ఉత్పత్తి పడిపోవడం, ఫలితంగా ఎరువుల ఉత్పత్తి తగ్గడం.. ఆ ప్రభావం భారతీయ వ్యవసాయ రంగాన్ని క్షీణింపచేసే అవకాశాలు ఉన్నాయి. ఫెర్టిలైజర్ల ఉత్పత్తి 24.6 శాతం పడిపోయినట్లు కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటించడం ఆందోళనకర అంశమే.

## మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

వాషింగ్టన్ : ఇరాన్పై అమెరికా–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం మరికొన్ని గంటల్లో ముగియనుంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణను పొడిగించేది లేదని ఇరాన్కు వార్నింగ్ ఇచ్చారు. హర్మూజ్ దిగ్బంధంతో ఇప్పటికే విజయం సాధించాం. అద్భుతమైన డీల్తో చర్చలకు ముగింపు పలుకుతాం'అని అన్నారు. ముందస్తు ప్రకటించినట్లు ఏప్రిల్ 22తో ఇరాన్పై అమెరికా కాల్పుల విమరణ ఒప్పందం ముగియనుంది. ఈ క్రమంలో ట్రంప్ సీఎన్బీసీ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో ఇరాన్తో ఒప్పందం విజయవంతంగా ముగిస్తాం. పశ్చిమాసియా యుద్ధ చర్చల్లో అమెరికా స్థానం బలంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం లేదు. అమెరికా తన వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడుకునే దిశగా అమెరికా కాల్పుల విమరణ ధైర్యంగా తీసుకున్న నిర్ణయం. పొడిగింపులు అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటాయి. ఈ నిర్ణయం అమెరికా తన చర్చా శక్తిని తగ్గించకుండా, ప్రత్యర్థులపై ఒత్తిడి కొనసాగించడానికి తీసుకున్నదని ఆయన సూచించారు. మేము చివరికి ఒక గొప్ప ఒప్పందాన్ని సాధిస్తాం. అమెరికా భవిష్యత్తు చర్చలు విజయవంతంగా ముగుస్తాయని, దేశానికి లాభదాయకమైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి





వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ

**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 21:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ అన్నారు. మంగళవారం మత్స్యకార గ్రామం రాజయ్యపేట లో గ్రామ వైస్సార్సీపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ కాసులమ్మ, మాజీ సర్పంచ్ పిక్కి రాంబాబు,మాజీ ఎంపీటీసీ పిక్కితాతీలు, మైలపల్లి బాబ్జి, మైలపల్లి సూరిబాబు, యెజ్జల అప్పలరాజు ఆధ్వర్యంలో పిక్కి నూకరాజు ఇంటి వద్ద సమావేశం ఏర్పాటు చేశారు.

ఈసామావేశానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ కి కష్టపడి పనిచేసి అందరూ ఐకమత్యం తో పార్టీని బలోపేతం చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకార నాయకులు కారే రాజుబాబుని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావు, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకర వెంకటరావు, ప్రచార కమిటీ అధ్యక్షులు కొప్పిశెట్టి హరి, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు యలమంచిలి చందు, మహిళా విభాగం అధ్యక్షురాలు రోజా రాణి, సర్పంచులు,ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు. రాజయ్యపేట వైస్సార్సీపీ నాయకులు జడ్పీటీసీ కాసులమ్మ ఆధ్వర్యంలో నూతనంగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షులు గోవిందరావు కి శాలువాకప్పి పుష్పగుచ్చేంతో శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిసిసిబి చైర్మన్ తాతారావుని పరామర్శించిన పీఏసీఎస్ అధ్యక్షులు

**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 21:** ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతరావు ను నక్కపల్లి, ఎస్ రాయవరం మండలాల పి ఏ సి ఎస్ అధ్యక్షులు పరామర్శించారు. తాతారావు కాలుకి గాయం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. గాజువాక ఆర్ కె హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తాతారావుని నక్కపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, కోరుప్రోలు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, ఎస్ రాయవరం బ్యాంక్ అధ్యక్షులు తుంపాల నాగేశ్వరరావు, పెనుగొల్లు అధ్యక్షులు పవన్ లు కలసి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# తమ్ముడి మరణాన్ని తట్టుకోలేక అన్న ఆత్మహత్య



**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 21:** తమ్ముడు అకాల మరణాన్ని తట్టుకోలేక అన్న ఆత్మహత్య చేసుకున్న ఘటన నక్కపల్లి మండలంలో చోటు చేసుకుంది.

నక్కపల్లి సి ఐ జె మురళి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.నక్కపల్లి మండలం రమణయ్యపేట గ్రామానికి చెందిన కర్రి నరేంద్ర తండ్రి చెల్లారావు, వయసు 40 సంవత్సరములు అను వ్యక్తి తేదీ 19. 4. 2026 న సుమారు 11 గంటలకు సమయంలో, గత కొద్దిరోజుల క్రితం తన తమ్ముడు గడ్డి మందు తాగి మరణించాడని మనస్థాపం చెంది ఇతను కూడా గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే బంధువులు గుర్తించి, తుని పాండురంగ హాస్పిటల్ లో జాయిన్ చేసి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ లో జాయిన్ చేయగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం సదరు వ్యక్తి మరణించడం జరిగిందని ఆయన తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని సిఐ మురళి తెలిపారు.

# భద్రకాళి బద్వేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు మూడో రోజు

**వరంగల్ సిటీ పెన్ సత్తా,** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని మకర వాహనం పై సాయంకాలం చంద్రప్రభ వాహనం;పై ఊరేగింపు జరిపారు. భవసాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను కోరికలు పట్టి పీడిస్తూంటాయని మకర వాహనం మీద సేవిపంబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఈ సంసార సాగరం నుండి తరింపబడతామని అలాగే మన మనస్సును ప్రేరేపిస్తాడు చంద్రుడు. చల్లదనానికి ప్రతీక చంద్రుడు. చంద్రప్రభవాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల మనస్సుకు స్వాంతన లభిస్తుంది. స్వాంతచిత్తుడైన జీవుడికి సాధనలో సంపత్తి కలిగి ఇహపర సౌఖ్యాలతో వర్ధిల్లుతాడని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉషకాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరాచార్య జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ .శ్రీమతి రామల సునీత, ధర్మకర్తలు శ్రీ మయూరి రామేశ్వరావు, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, శ్రీ అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా హనుమకొండ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా మరియు మాజీ శాసనసభ్యులు శ్రీ ఆరూరి రమేష్, నాగుర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పూజానంతరం అతిథులకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు శ్రీ నాగవెల్లి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కురిమిల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రమేష్, కోశాధికారి శ్రీరాముల నరేందర్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి అభిషేకం అనంతరం మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు తదుపరి ఆలయానికి విచ్చేసిన అశేష భక్త జనావళికి దాదాపు వెయ్యి మందికి నాయీ బ్రాహ్మణ కులసంఘం వారు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ ఉభయదాతలు వరంగల్ జిల్లా వడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గండికోట సంపత్-స్వప్న, మల్లయ్య- సరోజ, మహేష్- అనూష, కంది సురేష్-మేరి, వల్లెపు వెంకటేష్-కమల తదితరులు పాల్గొన్నారు.




సాయంకాలం గం॥ 07-00లకు ఎదుర్కోలు ఉత్సవం (కళ్యాణ రాయబారం) ప్రారంభమైంది. శివకళ్యాణ రాయబారంపై ప్రఖ్యాత సంస్కృత పండితులు, సరస భాషణ భూషణులు బ్రహ్మశ్రీ గోరుగంతు భాస్కరవెంకట సుబ్రహ్మణ్య శర్మ, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా మరియు ప్రసిద్ధ సంస్కృత పండితులు రాయప్రోలు వెంకట సత్యకామేశ్వర శర్మ, పిఠాపురం, కాకినాడ జిల్లా వారు నిర్వహించిన శివకళ్యాణ రాయబార ఘట్టం ఆహూతులను అలరించింది. ఈ ఘట్టాన్ని తిలకించిన భక్తులు కైలాసంలో ఉండి శివపార్వతుల కళ్యాణ రాయబారం నిర్వహిస్తున్న చందంగా ఒక అద్భుతమైన అనుభూతికి లోనయ్యారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

రేపు అనగా దివి: 22-04-2026 బుధవారం రోజున సాయంకాలం జరుపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణమునందు పాల్గొనగోరు (పాల్గొనదలచిన) భక్తులు రూ॥ 516/-లు దేవస్థానము నందు చెల్లించి రశీదు పొందగలరు. కళ్యాణములో పాల్గొన్న భక్తులకు శేషవస్త్రములు, ప్రసాదములు అందజేయబడును.

ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ విజయ్ కుమార్ , శ్రీ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# ఉచిత పాలిటెక్నిక్ కోర్సులకు అనాథ బాలికలు దరఖాస్తు చేసుకోవాలి.

- చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి



మహబూబాబాద్ **పెన్ సత్తా,** రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థ, హైదరాబాద్ నందు 2026-27 విద్యా సం.నికి గాను 3 సం.ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అనాథ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి తెలిపారు.

తొర్రూరు డివిజన్ కేంద్రంలో మంగళవారం నాడు దొనికెన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో ఉన్న మరియు వివిధ కారణాల వల్ల అనాథలైన బాలికలు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్(ణజజు), డిప్లొమా ఇన్ ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ణజుజుజు), డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్(ణజవీజు), డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ణజుజజు), ఝాజు, ఝాణ లైన ఈ ఆరు కోర్సుల్లో ప్రతి కోర్సులో 60 సీట్లకు గాను మొత్తం 360 సీట్లలో 70 శాతం సీట్లు వివిధ కారణాల చేత అనాథలైన బాలికలకు కేటాయించబడినవని దొనికెన వివరించారు.

ఇలాంటి బాలికలు పాలిటెక్నిక్ అర్హత పరీక్ష, పాలీసెట్ రాయకున్నా పర్వాలేదని కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉంటే సరిపోతుందని ఆయన తెలిపారు.

ఈ కోర్సుల్లో ప్రవేశానికి ముఖ్యంగా ఉంటే తల్లిదండ్రుల డెత్ సర్టిఫికెట్, సంబంధిత హాస్టల్ లేదా హోమ్ సూపరింటెండెంట్ డిక్లరేషన్, టీసీ, ఎస్సెస్సీ మెమో, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తదితర జిరాక్స్ పత్రాలు జతపరచి పూర్తి చేసిన అప్లికేషన్ ఫారాలను ఆయా జిల్లాల్లోని బాల రక్షా భవన్, బాలల సంరక్షణ విభాగంలో సమర్పించవలెనని ఆయన సూచించారు.

ఈ కోర్సుల్లో అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 23 మే, 2026 నాటి సాయంత్రం 05 గంటల వరకు అవకాశం ఉందని, ఇందులో ఎంపికైన అనాథ బాలికలకు కోర్సు పూర్తి అయ్యే మూడు సంవత్సరాల వరకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు ఉచిత వసతిని కూడా కల్పించనున్నందున అర్హత, అవకాశం ఉన్న సంబంధిత బాలికలు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని దొనికెన కోరారు.

వివరములకు, అప్లికేషన్లకు ఆయా జిల్లాల్లోని స్త్రీ, శిశు సంక్షేమ, మహిళాభివృద్ధి శాఖాధికారిని సంప్రదించవలెనని దొనికెన సూచించారు.

## నాభి శిల (బొడ్డురాయి) దేవతా ప్రతిష్టాపన మహోత్సవం

**శేరిలింగంపల్లి పెన్ సత్తా,** శేరిలింగంపల్లి గ్రామంలో నాభి శిల (బొడ్డురాయి) దేవత ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఈ నెల 24, 25, 26 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు శేరిలింగంపల్లి గ్రామ కమిటీ ప్రకటించింది. గ్రామ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్న ఈ మహోత్సవం సంప్రదాయాలు, ఐక్యత, భక్తి భావాలను ప్రతిబింబించేలా నిర్వహించబడుతుందని తెలిపారు.

కార్యక్రమాల వివరాల ప్రకారం, ఏప్రిల్ 24 శుక్రవారం ఉదయం 10:05 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రహోమం, మంటపారాధన, బ్రాహ్మణ సేవలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 4:00 గంటలకు మంటప దేవత ఆహ్వానం, ప్రతిష్ఠా హోమం జరుగుతుంది. సాయంత్రం 7:00 గంటలకు జలాధివాసం, శయనాధివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం, ఫలాధివాసం నిర్వహించబడతాయి. రాత్రి 9:05 గంటలకు అఖండ సేవ కొనసాగుతుంది.

ఏప్రిల్ 25 శనివారం ఉదయం 7:05 గంటలకు దేవతామూర్తుల ఉత్థాపన స్నానం, శైల లేపనం జరుగుతుంది. ఉదయం 8:00 గంటలకు యంత్ర స్థాపన, మూర్తి స్థాపన ప్రధాన కార్యక్రమంగా నిర్వహించబడుతుంది. ఉదయం 10:00 గంటలకు ఐదు వాస్తు హోమాలు, ఉదయం 11:10 గంటలకు బలి హరణ జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు అభిషేకం, అలంకరణ అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు గడప కడతలు, ఊరేగింపు, పోతరాజు, నరసింహ ఎడ్లు, పంబల్లు, బ్రాహ్మణ సేవలతో గ్రామ ప్రదక్షిణ నిర్వహించబడుతుంది.

ఏప్రిల్ 26 ఆదివారం ఉదయం 9:05 గంటలకు గ్రామ బోనాలు, పోతరాజులు, డప్పు వాయిద్యాలతో ఉత్సవాలు జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు బోనాల దేవతల కుంభం, ఊరంతా రంగం కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

ఈ మూడు రోజుల పాటు గ్రామంలో మాంసాహారం, మద్యం పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ మహోత్సవాన్ని ఘన విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుక మరింత వైభవంగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతిష్ఠాపన కార్యక్రమం శ్రీమతి ఓ శ్రీ టీ. కృష్ణ, టీ. రేణుక చేతుల మీదుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు రవి యాదవ్, ప్రధానకార్యదర్శి దేవులపల్లి శ్రీనివాస్ గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నాగులవంచ లో మొక్కజొన్న రైతుల రాస్తారోకో



**చింతకాని పెన్ సత్తా, ప్రతినిధి.** చింతకాని:మొక్కజొన్నలు 26 క్వింటాళ్ళ పరిమితిని ఎత్తివేసి రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరుతూ ఖమ్మం – బోనకల్ ప్రధాన రహదారిపై నాగులవంచ లో ̄ా= విగ్రహం వద్ద
చింతకాని మండల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలు ట్రాన్స్పోర్టేషన్ చేసేందుకు సరిపడా లారీలను ఏర్పాటు చేసి కొనుగోలు చేసిన పంటను తరలించాలని డిమాండ్ చేశారు. 9గంటల నుండి రైతులు రాస్తారోకో నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించి. ాఅ వీరేందర్ తో పాటు సొసైటీ జజూ యాలమూడి శ్రీనివాసరావులు వచ్చి రైతు నాయకుల్ని శాతింపజేయడంతో రాస్తారోకో విరమించారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి జిల్లా: పెన్ సత్తా,**
ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో స్కాలర్స్ కళాశాలకు చెందిన విద్యార్థిని మహాలక్ష్మి ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో మహాలక్ష్మిని ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు చంద్రకళ, చంద్రమౌళిని అభినందించి, మహాలక్ష్మి ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవలో ముందుండాలని సూచించారు. తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, పవిత్ర భాను ప్రకాష్, నీలస్వామి, వెంకట్ సాగర్, రవి ప్రకాష్, నాగరాజు, మోహనాచారి, సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ మండల కేంద్రంలో ధర్మసాగర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుల రాజీనామా



**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెన్ సత్తా,** నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఇంద్రమ్మ కమిటీకి లబ్ధిదారుల ఎంపికలో ,నిర్మాణ విషయంలో ఎలాంటి సమాచారం లేకుండా సలహాలు సూచన తీసుకోకుండా ప్రభుత్వ ఉద్దేశాన్ని, ఎమ్మెల్యే ఉద్దేశాన్ని పాటించకుండా ఇష్టం వచ్చినట్టు అధికారులు వ్యవహరిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నందున నలుగురు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి శరత్, రావుల వెంకటరెడ్డి,బొడ్డు లెనిన్, బొడ్డు అరుణ రాజీనామాచేశారు.

## ఏనుగు ఆకారపు పంది పిల్ల ఘటన.



**వనపర్తి జిల్లా పెన్ సత్తా,** నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కారు పాముల గ్రామంలో ఈ వింత చోటుచేసుకుంది యజమాని పెద్ద కారు పాముల గ్రామానికి చెందిన కూరాకుల వెంకటయ్య పందులు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఆయన పెంచుతున్నటువంటి ఒక పంది ఏడు పిల్లలకు జన్మనిచ్చింది వింత రూపము ఆ 7 పిల్లలకు అచ్చం ఏనుగు తొండం ఆకారం తలకు ఇరువైపులా పెద్ద చెవులతో పుట్టింది చూస్తే ఎవరైనా ఏనుగు పిల్ల అని బ్రహ్మ పడేలా ఉంది దురదృష్టవశాత్తు ఆ వింత పంది పిల్లలతో పాటు మరో పిల్ల కూడా పుట్టిన కొద్దిసేపటికి చనిపోయాయి మిగిలిన ఐదు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నాయి ఈ విషయం తెలియగానే పంది కడుపున ఏనుగు పిల్ల అని వార్త దావగ్ని లా వ్యాపించింది వింత పిల్లను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వెంకటయ్య ఇంటికి బారులు తీరారు చాలామంది దీనిని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంతో ముడిపెడుతూ కలియుగంలో ఇలాంటి వింతలు జరుగుతాయని బ్రహ్మంగారు చెప్పారని చర్చించుకుంటున్నారు పశు వైద్యులు నిపుణులు జన్యుపరమైన లోపం వల్లజరిగిన పరిణామమని పశు వైద్య నిపుణులు నిర్ధారణ చేశారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.

– జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,** జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారు లు, ఎంపీడీవో లు, ఏటీఎంలు మరియు సంబంధిత శాఖల అధికారుల తో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం 168 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరిందని, ముఖ్యంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా ధాన్యం వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు .
రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించడంతో పాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు..
నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, కూలీలు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని తాలు, తడి లేకుండా శుభ్రంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.
కొనుగోలు కేంద్రాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# భద్రగిరి మార్ట్ సృష్టి పై ప్రశంసల జల్లు ...!

– ఐటీడీఏ పిఓకు సీనియర్ ఐఏఎస్ అధికారిని శాంతి కుమారి అభినందనలు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,** భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ఎంతో ప్రయోజనకరమని దీని ఏర్పాటులో విశేషంగా కృషి చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ అభినందనీయులని మెచ్చుకుంటూ వైస్ చైర్‌పర్సన్ మరియు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్.ఆర్.డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఐటీడీఏ పీవో రాహుల్ కు ప్రశంసా పత్రం పంపించారు. భద్రాద్రి మార్ట్ చేస్తున్న ప్రశంసనీయమైన కృషిని నేను ఈ పత్రం ద్వారా అభినందిస్తున్నట్లు తెలిపారు.
స్థానిక గిరిజన ఉత్పత్తులకు విలువను జోడించి, బ్రాండింగ్ కల్పించి, భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ సౌకర్యాలను కల్పించడంలో మీ చొరవ నిజంగా అభినందనీయం అన్నారు.ఈ ప్రయత్నం గిరిజన వర్గాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వారి ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌లతో అనుసంధానించడం ద్వారా వారిని సాధికారులను చేస్తుందని మరియు సమగ్ర అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని నేను నమ్ముతున్నట్లు ఆ ప్రశంస పత్రంలో పేర్కొన్నారు.

## గోదావరి కరకట్ట ప్రదేశాలలో ప్రకృతి వనం ఏర్పాటు.

భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,** భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున ఉన్న దశాబ్దాల నాటి పురాతన చెత్త డంప్ సైటును ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పనిచేసిన సమయంలో ఆయన మద్దతుతో సబ్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ సమగ్ర గ్రీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించడంతో గోదావరి కరకట్ట ప్రదేశాలలో ప్రకృతి వనం ఏర్పాటుకు మార్గం సుమగమైనదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు.

మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి గత సంవత్సరం గోదావరి కరకట్ట ప్రదేశాలలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2025 మరియు ఫిబ్రవరి 2026 మాసంలో ప్లాస్టిక్ వ్యర్థాలను 100 కిలోల వరకు తొలగించడం జరిగిందని అలాగే అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఐదు ఎకరాలలో పదివేల యూకలిప్టస్ మొక్కలు గ్రామ పంచాయతీ సహకారంతో నాటించి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం జరిగిందని అన్నారు. నవంబర్, డిసెంబర్ 2025 మాసములో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయడానికి భారీ యంత్రాలను మోహరించి, ఇసుక ఎక్స్ వెయిటర్ లారీలు వ్యర్థాలను గ్రామ పద్ధతిలో తొలగించడం జరిగిందని అన్నారు. క్లియర్ చేసిన భూమిని గ్రైండింగ్ చేసి ప్లాంటేషన్ కోసం సిద్ధం చేసి భద్రాచలం జిపి ద్వారా బయో రీమిడేయేషన్ ప్రయత్నంగా పదివేల యూకలిప్టస్ మొక్కలు నాటి గ్రామ పంచాయతీ భద్రాచలం ద్వారా క్రమం తప్పకుండా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారని అన్నారు.

గోదావరి ఒడ్డున ఉన్న గ్రీన్ జోన్ క్లైమ్ చేసిన వ్యర్థాల డంపింగ్ యార్డ్ నుండి కనిపించే రూపాంతరం రాబోయే రెండు మూడు సంవత్సరాల లో గోదావరి నది తీర ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యాన్ని గన్నియంగా పెంచుతుందని ప్రాంతాన్ని మరింత శుభ్రపరచడం మరియు పునర్ధరించడంలో మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు.
దీని ప్రభావం వలన దశాబ్దాల నాటి చెత్త డంపింగ్ స్థలం గోదావరి పొడవున మంచి గ్రీన్ జోన్ గా రూపాంతరం చెంది పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరిస్తుందని దీంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజానీకానికి ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు.
సారపాక భద్రాచలం వంతెన జాతీయ రహదారి అధికారులతో నిరంతర సమన్వయం ఫలితంగా 2026 మార్చ్ లో సారపాక భద్రాచలం వంతెన పై వీధిలైట్లు ఏర్పాటు చేయబడ్డాయని దీర్ఘకాలంగా ఉన్న ప్రజా భద్రత సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు.

సి ఎస్ ఆర్ కార్యకలాపాల కింద ఐటీసీతో సమన్వయం చేసుకొని వంతెనకు రెండు వైపుల నుండి అప్రోచ్ రోడ్ల మధ్యస్థం పొడవునా పూల పెంపకం మరియు గ్రీన్ కవర్ పెంపుదల చేపట్టిందని, మార్చి 2026 లో పూర్తయిందని, దీని ఫలితంగా సౌందర్యం మరియు ఆకుపచ్చ కవర్ గనియంగా మెరుగుపడిందని అన్నారు.
బ్రిడ్జి ఇకె ఇల్యూమీనేషన్ ద్వారా మెరుగైన రహదారి భద్రత, కీలకమైన ధమనుల రోడ్ల వెంట సౌందర్యం మరియు గ్రీన్ కవర్ తో గణనీయమైన మెరుగుదల, పరిపాలన మరియు కార్పొరేట్ సిఎస్ఆర్ మధ్య సమర్థవంత మైన సమన్వయం ద్వారా సాధించబడిందని ఆయన అన్నారు.

## రైతులు సమస్యలపై డిఎం శ్యామ్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు



**చింతకాని పెన్ సత్తా, ప్రతినిధి.** చింతకాని మండలం నాగలవంచ గ్రామానికి వచ్చిన మార్కుఫెడ్ ఐవీ శ్యామ్ కుమార్ కి రైతుల సమస్యలపై వినతి పత్రం ఇస్తున్న రైతు నాయకులు రౌతు అప్పారావు, ఆలస్యం రవి, అంబటి లచ్చయ్య, అంబటి సత్యం, మరియు రైతులు... ఈ కార్యక్రమం లోతదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: పెద్దమందడి ఎస్సై జలేందర్ రెడ్డి




**వనపర్తి జిల్లా పెన్ సత్తా,**
పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జలేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆల్వాల గ్రామ చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వాహనదారులను ఆపి మద్యం పరీక్షలు నిర్వహించగా, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ఎస్సై మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.
ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని పేర్కొన్నారు.
ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షిత రవాణా వ్యవస్థకు తోడ్పడాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయునీ వీడ్కోలు, విరమణ మహోత్సవం

గురువు బాటలో శిష్యులు నడవాలి



**చేగుంట పెన్ సత్తా,**
చేగుంట మండలం చిన్నశివ్నూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న, శ్రీ బత్తుల రాములు పదవీ విరమణ మహోత్సవం మంగళవారం నాడు పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా పదవి విరమణ జరిగింది. సభ అధ్యక్షుడు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ నీరజ, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వామి గౌడ్ పాల్గొని రాములు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం రాములు, అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు వెంకట్ రాంరెడ్డి, కృష్ణారావు, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, పొన్నమల రాములు, చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సింహారావు, జగన్ లాల్, మనోహర్ రావు, నాగరాజు, బాలపోచయ్య, తిరుపతి రెడ్డి, వెంకటేష్, కృష్ణమూర్తి, మల్లికార్జున్ పాల్గొన్నారు. అలాగే ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వారాల నర్సింలు, అమ్మ కమిటీ చైర్మన్ రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, చక్రధర్, రాజశేఖర్, సుధాకర్, రాజిరెడ్డి, మాజీ హెచ్ఎం ఫర్జానా, ఇతర ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాములుకి పదవీ విరమణ శుభాకాంక్షలు వారు తెలిపారు.


పెన్ సత్తా

# ఎడిటోరియల్

## విశిష్టాద్వైత మతోద్ధారకుడు రామానుజుడు

రాజాదరణ పొంది ప్రాబల్యాన్ని సంతరించుకున్న జైన, బౌద్ధ, శైవ మతాలు స్థానిక ఆచార వ్యవహారాలలో కలసి, అనేకానేక శాఖలుగా విభజితాలై, వేర్వేరు సిద్ధాంతాలను ప్రతిపాదిస్తూ తమ శాఖలు గొప్పవని నొక్కి చెబుతూ, మూల ఉపనిషత్తుల సారాన్ని ప్రజలకు చేరువ చేయజాలని సమయాన, విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించి ఉద్ధరించారు శ్రీ రామానుజాచార్యులు. త్రిమతాచార్యులలో, ద్వితీయులైనా, కర్తవ్య నిర్వహణలో అద్వితీయులు. అసమాన ధైర్యాన్ని ప్రదర్శించి, సాటిలేని భక్తి తత్పరు నిగా తత్వవేత్తగా, ఆస్తిక హేతువాదిగా, పరమ యోగిగా, శంకర భగవత్పాదుల అద్వైత సిద్ధాంతం లోని దోషాలను సరిదిద్ది, నాటికి ప్రబల ప్రచారంలో ఉన్న సంప్రదాయాలన్నీ, దేవుడిని కొలవడానికి భిన్న మార్గాలే కాని, వైదిక మతానికి బదులుగా పాటించాల్సినవి కానే కాదని నొక్కి చెప్పిన ధీశాలి ఆయన. రామానుజులు జన్మించేనాటికి చోళులు, శైవ మతానుయాయులు అయినప్పటికీ, వైదిక మతాలను వ్యతిరేకించ లేదు. చాళుక్యులు శైవ మతస్తులు అయి ఉండి, తర్వాత జైన మతాన్ని ఆలపించారు. హొయసల రాజులు, జైన, వీరశైవ మతాలను ఆదరించారు. మౌర్యుల కాలానికి బౌద్ధం క్షీణ దశకు చేరుకుంది. మద్రాసుకు 30 మైళ్ళ దూరాన గల, శ్రీపెరుంబుదూరులో, హరిత గోత్రోద్భవులు, ఆపస్తంభ సూత్ర, యజుర్వేద శాఖాధ్యాయులు, శ్రీమాన్ అసూరి సర్వ క్రతు కేశవ సోమయాజి దీక్షితార్ మరియు కాంతిమతి దంపతులకు కలియుగ సంవత్సరం 4118 క్రీస్తు శకం1017 వైశాఖ శుక్ల పక్ష షష్టి గురువారం జనన మొందారు. కేశవ తన కుమారునికి, ప్రాథమిక విద్య స్వయంగా నేర్పగా, అనంతరం కాంచీపురానికి వెళ్లి యాదవ ప్రకాశుల వద్ద వేదాంతం అభ్యసించి, మూలానికి వ్యాఖ్యానం చేయడంలో గురు – శిష్యులకు భేదాభిప్రాయాలు కలువగా తమ విశిష్టాద్వైతాన్ని నెగ్గించుకున్నారు రామానుజులు. దీనితో గురువు కాశీకి కలసి తమతో పయనమైన, శిష్యుడిని చంపించే కుట్ర చేయగా, అది తెలుసుకుని, తప్పించుకొని కంచికి చేరారు. శ్రీరంగంలోని వైష్ణవ గురువైన అలవందారు, రామానుజుని ప్రతిభ గురించి విని శిష్యుడైన, పెరియ నంబిని పంపగా, వెనువెంటనే ఆయన పయనమయ్యారు. రామానుజుడు, శ్రీరంగం చేరే సమయానికి, ఆలవందారు తుది శ్వాస వదిలారు. భౌతిక దేహ వేళ్లలో, 3 విచిత్రంగా ముడుచుకొని ఉండడాన్ని గమనించారు. ఆయన మూడు కోరికలు తీరకుండా ఉండిపోయారని, అలవండారు శిష్యుల ద్వారా విని, మూడు కోరికలు అయిన, బ్రహ్మసూత్రాలకు, సహస్ర నామాలకు, తరువాయి మొళికి వ్యాఖ్యానాలు రాస్తామని, వాగ్దానం చేయడంతో మూడు వేళ్ళు తెరుచుకున్నాయని చెబుతారు. తర్వాత మధురాంతకంలో పెరియ నంబికి శిష్యులుగా మారారు. విద్యాభ్యాస సమయాన, తన భార్య గయ్యాలి తనం కారణంగా, గురువు శ్రీరంగం వెళ్లనందుకు నొచ్చుకున్న రామానుజులు, సంసార బంధం వీడి, సన్యాసాశ్రమం స్వీకరించారు. తిరు కోటి యార్ నంబి ప్రఖ్యాతి విని, తనను శిష్యునిగా స్వీకరించమని, ఆరు మార్లు ప్రాధేయ పడినా, ఫలితం లేక పోగా, ఏడవ సారి చేర బిలిచి, మంత్ర రహస్యం ఎవరికీ చెప్ప కూడదని వాగ్దానాన్ని పొంది, ఉపదేశం చేశారు. మోక్ష సంపాదనకు ఆ మంత్ర శక్తి సాధనం లేదని భావించి, ఒక వైష్ణవాలయం గోపురం ఎక్కి, గురువుకు చేసిన ప్రమాణాన్ని పక్కన పెట్టి, ఉపదే దేశిత మంత్రాన్ని, బహిరంగంగా ఎలుగెత్తి ప్రకటించారు. గురువు కోపంతో నరకానికి వెళతావు అని అన్నప్పుడు, జన సమూహానికి మోక్షం లభిస్తే, తాను ఒక్కడు నరకానికి వెళ్ళడానికి సిద్ధమని బదులు ఇచ్చారాయన. శిష్యుని ఉన్నత ఆదర్శానికీ, సంతోషించి, గురువు ఆశీర్వదించారు. అద్వైత వేదాంతి యగు, యజ్ఞమూర్తితో, శ్రీరంగంలో 16 రోజులు వాదించి, ఓడించగా, ఆయన శైవం పుచ్చుకున్నారు. బ్రహ్మసూత్రాలకు భాష్యం, వేదాంత సారం, వేదాంత దీపం, వేదాంత దీపిక, వేదార్థ సంగ్రహం శ్రీరంగ గద్యం, వైకుంఠ గద్యం, మొదలైన రచనలు చేశారు. తిరుపతి దేవస్థానంలో పూజాదికాలపై, తగాదా రాగా రామానుజులు మధ్యవర్తిగా ఉండి, వైష్ణవ ప్రాబల్యానికి కట్టుదిట్టం చేశారు. చేసిన వాగ్దానం ప్రకారం బ్రహ్మసూత్రాలకు వ్యాఖ్యానాలు రాయగా, పరాశర బట్టు చేత సహస్ర నామాలకు, తమ చుట్టమైన తిరుక్కురైప్పిరన్ చేత తిరువాయి మొలి మీద వ్యాఖ్యానాలు రాయించారు. కావేరీ తీర సాలిగ్రామం అనే చోట 12ఏళ్లు నివసించి, జైనులను ఓడించి, బిత్తి దేవుని వైష్ణవునిగా మార్చారు. చాత్తాద శ్రీవైష్ణవులు అమ్మంగార్ల కైంకర్యం చేసే సంప్రదాయాలను ఏర్పరిచారు. మేల్కోటలో, రామ ప్రియ అనే విగ్రహాన్ని తెప్పించి, ప్రతిష్టింపజేసి, రథోత్సవం నాడు ఆలయంలో పంచములకు ప్రవేశం కల్పించారు. శ్రీరంగంలో మత ప్రచారానికి 74 మంది శిష్యులను నియమించారు. వ్యాస సూత్ర భాష్యం గీతా భాష్యం, తర్క భాష్యం తదితరాలు రాయడం చేత "భాష్యకారుడు" అని త్రిదండి కావడం వల్ల "యతి రాజు" అని, "ఎంబరు మానారు" అని, లబ్ధ ప్రతిష్టులు అయినారు. రామానుజులు ఆనాటి ఆచార వ్యవహారాలు, చాందసంగా మారి, సామాజిక ప్రగతికి అడ్డు రాకముందే, గుర్తించి వాటిని, మానడమో, మార్చడమో చేయాలని కర్తవ్య నిర్దేశం చేశారు. గురువు చెప్పేదంతా గుడ్డిగా నమ్మక తర్కానికి గురిచేసి, తప్పో, ఒప్పో నిర్ణయించు కోవడం పాపం కాదని, హితవు పలికారు. సమాజ శ్రేయస్సు కన్నా, వ్యక్తిగత శ్రేయస్సు ముఖ్యం కాదని రామానుజులు నొక్కి చెప్పారు.

# వంటకాలు తాజాగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి



ఎండలు ముదురుతున్న కొద్దీ మన చుట్టూ ఉన్న వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తాయి. వేసవిలో కేవలం దాహం ఇంకా అలసట మాత్రమే కాదు ఆహారం నిల్వ చేయడం కూడా ఒక పెద్ద సవాలుగా మారుతుంది. అధిక ఉష్ణోగ్రతలు ఇంకా తేమ కారణంగా మనం తినే పదార్థాల్లో బ్యాక్టీరియా శరవేగంగా వృద్ధి చెందుతుంది. దీనివల్ల ఆహారం చాలా త్వరగా పాడైపోయి విషపూరితంగా మారుతుంది. పర్యవసానంగా ఫుడ్ పాయిజనింగ్, డయేరియా వంటి తీవ్రమైన జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఈ ప్రమాదకర పరిస్థితుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే వంటింట్లో మనం చేసే పనుల పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలి. సాధారణంగా వేసవి కాలంలో వాతావరణంలోని వేడి వల్ల ఆహారంలోని కొవ్వులు విచ్ఛిన్నమై దుర్వాసన వస్తుంటాయి. ముఖ్యంగా పాలు, పప్పులు ఇంకా మాంసం వంటి ప్రోటీన్ అధికంగా ఉండే పదార్థాలపై బ్యాక్టీరియా ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆహారాన్ని ఎక్కువ సేపు బయట ఉంచి ఆ తర్వాత ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల కూడా అది త్వరగా పాడవుతుంది. అందుకే రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రతను ఎప్పుడూ 1 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉండేలా చూసుకోవాలి. వండిన ఆహారాన్ని రెండు గంటలలోపు ఫ్రిజ్‌లో పెట్టడం మంచిది. అయితే వేడి వేడి పదార్థాలను నేరుగా ఫ్రిజ్‌లో పెట్టకుండా గది ఉష్ణోగ్రతకు వచ్చే వరకు చల్లారనివ్వాలి. లేదంటే ఫ్రిజ్ లోపల ఉష్ణోగ్రత పెరిగి ఇతర వస్తువులు కూడా పాడయ్యే అవకాశం ఉంది. చాలామంది చేసే పొరపాటు ఏంటంటే.. బంగాళాదుంపలు, ఉల్లిపాయలు ఇంకా వెల్లుల్లిని ఫ్రిజ్‌లో పెట్టడం. నిజానికి వీటిని ఫ్రిజ్‌లో పెడితే తేమ వల్ల అవి త్వరగా కుళ్ళిపోతాయి. వీటిని ఎప్పుడూ గాలి తగిలే పొడి ప్రదేశంలోనే నిల్వ చేయాలి. అలాగే ఫ్రిజ్‌ను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవడం చాలా అవసరం. మురికిగా ఉన్న ఫ్రిజ్ బ్యాక్టీరియా వృద్ధికి కేంద్రంగా మారుతుంది. ఆహారాన్ని నిల్వ చేసేటప్పుడు ఎప్పుడూ గాలి చొరబడని డబ్బాలను మాత్రమే వాడాలి. పాత ఆహార పదార్థాలను కొత్తగా వండిన వాటితో కలపడం వల్ల కూడా ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి. కాబట్టి తాజాగా ఉన్నవాటిని విడిగా ఉంచడమే క్షేమం. పండ్లు ఇంకా కూరగాయల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరం. ఆకుకూరలను కడిగి బాగా ఆరబెట్టిన తర్వాత పేపర్ టవల్‌లో చుట్టి నిల్వ చేస్తే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కోసిన పండ్లను వెంటనే తినేయాలి లేదా గాలి చొరబడని డబ్బాలో పెట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి. ఇక మాంసాహారం విషయానికి వస్తే మాంసం, చేపలు ఇంకా గుడ్లను ఇతర వంటకాలతో కలవకుండా విడివిడిగా భద్రపరచాలి. వేసవిలో వండని మాంసం నుండి వెలువడే బ్యాక్టీరియా వండిన పదార్థాలకు సోకకుండా చూసుకోవడం అత్యంత కీలకం. ఇది ఆహారం కలుషితం కాకుండా కాపాడుతుంది.

# అన్ని జబ్బులకీ వెల్‌కమ్ చెబుతున్న కొత్త లోపం




ప్రస్తుత కాలంలో పోషకాహారం గురించి మాట్లాడేటప్పుడు అందరూ ప్రోటీన్, విటమిన్ డి లేదా ఐరన్ గురించి మాత్రమే చర్చిస్తున్నారు. కానీ ప్రపంచవ్యాప్తంగా డెబ్బై ఆరు శాతం మంది ప్రజలు ఒక అత్యంత కీలకమైన పోషక లోపంతో సతమతమవుతున్నారని ఇటీవల వెల్లడైన పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. మన శరీరం తనంతట తానుగా తయారు చేసుకోలేని, కేవలం ఆహారం ద్వారా మాత్రమే అందాల్సిన ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లోపం ఇప్పుడు ఒక గ్లోబల్ హెల్త్ క్రైసిస్ గా మారుతోంది. కేవలం చేపల నూనె క్యాప్సూల్స్ గురించి మాత్రమే తెలిసిన సామాన్యులకు ఇది ఎంతటి ప్రమాదకరమైన లోపమో తెలియడం లేదు. గత రెండు దశాబ్దాలుగా మన ఆహారపు అలవాట్లలో చోటు చేసుకున్న భారీ మార్పులే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్? లోపానికి ప్రధాన కారణం. పూర్వకాలంలో ప్రజలు చేపలు, గింజలు ఇంకా విత్తనాలను ఎక్కువగా తీసుకునేవారు. కానీ నేటి ఆధునిక జీవనశైలిలో ప్రాసెస్డ్ ఫుడ్స్ ఇంకా రిఫైన్డ్ వెజిటబుల్ ఆయిల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. దీనివల్ల శరీరంలో ఒమేగా 6 స్థాయిలు పెరిగి ఒమేగా 3 స్థాయిలు గణనీయంగా పడిపోయాయి. ఒమేగా 6 నూనెలు శరీరంలో వాపులకు కారణమై దీర్ఘకాలిక వ్యాధులను ప్రేరేపిస్తాయి. ముఖ్యంగా శాఖాహారులు ఇంకా పట్టణ ప్రాంతాల్లో నివసించే పద్దెనిమిది నుండి ఇరవై ఐదు ఏళ్ల లోపు యువతలో ఈ పోషక లోపం ఎక్కువగా కనిపిస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. ఈ పోషకం లేకపోవడం వల్ల మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం ఇంకా శరీరంలో ఇన్ఫ్లమేషన్ నియంత్రణ దెబ్బతినే అవకాశం ఉంది. శరీరంలో ఒమేగా 3 తక్కువగా ఉన్నప్పుడు కొన్ని లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. చర్మం పొడిబారడం, జుట్టు చిట్లిపోవడం, ఏకాగ్రత దెబ్బతినడం లేదా బ్రెయిన్ ఫాగ్ వంటి సమస్యలు ఎదురవుతాయి. తరచుగా మూడ్ స్వింగ్స్ రావడం, విపరీతమైన అలసట ఇంకా కీళ్లలో అసౌకర్యం కలగడం వంటివి

ఈ లోపానికి సంకేతాలు. ఇవి నెమ్మదిగా మొదలవుతాయి కాబట్టి చాలామంది వీటిని సాధారణ అలసటగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఈ లక్షణాలు కనిపిస్తున్నాయంటే మీ మెదడు ఇంకా గుండెకు కావాల్సిన ఇంధనం అందడం లేదని అర్థం. మన రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండాలన్నా, మెదడు చురుకుగా పనిచేయాలన్నా ఈ ఫ్యాటీ యాసిడ్స్ ఉండటం తప్పనిసరి. ఇవి మన మెటబాలిక్ ఫంక్షన్లను కూడా ప్రభావితం చేస్తాయి. ఈ లోపాన్ని అధిగమించడానికి మన రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలని బెంగళూరులోని కిమ్స్ హాస్పిటల్ డైటెటిక్స్ విభాగం నిపుణులు సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు సాల్మన్, సార్డినెస్ లేదా మాకేరెల్ వంటి ఫ్యాటీ ఫిష్ తీసుకోవడం ఉత్తమం. శాఖాహారులు అయితే అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్ ఇంకా బ్రెజిల్ నట్స్ ను ఆహారంలో భాగం చేసుకోవాలి. అవకాడో, సోయా ఉత్పత్తులు ఇంకా కానోలా ఆయిల్ వాడటం వల్ల కూడా ఒమేగా 3 అందుతుంది. అవసరమైతే వైద్యుల సలహాతో సప్లిమెంట్లను కూడా వాడవచ్చు. ఈ పోషకాలు కేవలం ఒక ట్రెండ్ మాత్రమే కాదు, ఇవి గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచే ఒక బలమైన పునాది వంటివి.

# బాడీలోని కొవ్వు మంచులా కరగాలంటే..?



ఈ రోజుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో సామాన్యుల నుంచి స్టార్ల వరకు అందరూ రకరకాల హెర్బల్ డ్రింక్స్‌పై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గడానికో, జీర్ణక్రియ మెరుగుపడటానికో చాలామంది రోజూ జీలకర్ర నీరు తాగుతుంటారు. అయితే ఈ నీటిని ఎప్పుడు తాగాలి? ఎలా తయారు చేయాలి? అనే విషయంలో చాలామందికి సరైన అవగాహన ఉండదు. అతిగా తాగడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువ జరిగే ప్రమాదం ఉందని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు ఫోకస్ పెడుతున్నారు. సామాన్యుల నుంచి బాలీవుడ్ సెలబ్రిటీల వరకు అందరూ తమ ఫిట్‌నెస్ మంత్రంగా వివిధ రకాల ఔషధ జలాలను ఆశ్రయిస్తున్నారు. సోంపు నీరు, మెంతుల నీరు, సెలెరీ వాటర్ వంటివి జాబితాలో ఉన్నప్పటికీ.. అందరూ ఎక్కువగా ఇష్టపడేది మాత్రం జీలకర్ర నీరు. అయితే ఇది కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. దీనిని సరైన పద్ధతిలో తీసుకుంటే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. జీర్ణక్రియకు అమృతం: ఆయుర్వేదం ప్రకారం జీలకర్ర ఒక గొప్ప వంటింటి ఔషధం. ఇది మందకొడిగా ఉన్న జీర్ణశక్తిని ఉత్తేజపరుస్తుంది. మన శరీరంలోని విషపూరిత పదార్థాలను బయటకు పంపడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఆకలి లేమితో బాధపడేవారికి ఇది గొప్ప ఉపశమనం. అయితే చాలామంది త్వరగా ఫలితం రావాలని రోజంతా ఈ నీటిని సిప్ చేస్తూ ఉంటారు. కానీ అలా చేయడం వల్ల ఆశించిన ప్రయోజనం అందకపోవచ్చు. తయారు చేసే సరైన పద్ధతి: జీలకర్ర నీటిని ఎలా తయారు చేస్తున్నారనే దానిపైనే దాని ఫలితం ఆధారపడి ఉంటుంది. ఒక స్పూన్ జీలకర్రను రాత్రంతా ఒక గ్లాసు నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని బాగా మరిగించాలి.

నీరు రంగు మారే వరకు మరిగించడం వల్ల జీలకర్రలోని పోషకాలు నీటిలోకి చేరుతాయి. మరిగించిన నీటిని వడకట్టి, అది గోరువెచ్చగా ఉన్నప్పుడు మాత్రమే తాగాలి. మరీ వేడి నీటిని తాగడం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఎప్పుడు తాగితే ఫలితం..?: జీలకర్ర నీటిని తాగడానికి ఉత్తమ సమయం ఉదయం ఖాళీ కడుపుతో తాగడం. ఒకవేళ ఉదయం వీలు పడకపోతే, భోజనం చేసిన తర్వాత చిన్న చిన్న సిప్స్ తీసుకుంటూ తాగవచ్చు. ఇలా చేయడం వల్ల భోజనం తర్వాత కలిగే కడుపు ఉబ్బరం లేదా భారంగా ఉండే సమస్య తగ్గుతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో శరీరంలో కలిగే మంటను తగ్గించి, చల్లదనాన్ని ఇవ్వడానికి ఇది బాగా పనిచేస్తుంది.

# శతకాభిషేకం

## సెంచరీతో విరుచుకుపడ్డ ఓపెనర్

## సన్‌రైజర్స్ హ్యాట్రిక్

## ఉప్పల్‌లో దిల్లీ చిత్తు

**నీళ్లలో ఉన్నప్పుడు మొసలిలా.. సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ తిరుగులేని జట్టులా కనిపిస్తోంది. ఉప్పల్ స్టేడియంలో ప్రత్యర్థి ఎవరైనా.. అలవోకగా మట్టికరిపిస్తూ సంచలన విజయాలతో దూసుకెళ్తోంది. సన్‌రైజర్స్ బాధిత జట్ల జాబితాలో దిల్లీ క్యాపిటల్స్ చేరింది. ఓపెనర్ అభిషేక్ శర్మ అజేయ శతకంతో చెలరేగడంతో మొదట భారీ స్కోరు సాధించిన హైదరాబాద్.. తర్వాత బౌలింగ్‌లో సాధికారిక ప్రదర్శనతో హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో ఆ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి దూసుకెళ్లింది. సన్‌రైజర్స్ నెగ్గిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ మొదట బ్యాటింగ్ చేయడం విశేషం. దిల్లీకిది మూడో ఓటమి.**

ఓపెనర్ అభిషేక్ శర్మ (135 నాటౌట్; 68 బంతుల్లో 10ఐ4, 10ఐ6) విధ్వంసక శతకం సాధించిన వేళ.. ఐపీఎల్-19లో సన్‌రైజర్స్ వరుసగా మూడో విజయంతో అదరగొట్టింది. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో ఆ జట్టు 47 పరుగుల తేడాతో దిల్లీని చిత్తు చేసింది. అభిషేక్‌కు తోడు హెన్రిచ్ క్లాసెన్ (37 నాటౌట్; 13 బంతుల్లో 3ఐ4, 3ఐ6), ట్రావిస్ హెడ్ (37; 26 బంతుల్లో 2ఐ4, 2ఐ6) కూడా మెరుపులు మెరిపించడంతో మొదట సన్‌రైజర్స్ 2 వికెట్లకు 242 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఇషాన్ మలింగ (4/32), హర్ష్ దూబే (3/12)ల దెబ్బకు దిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు చేయగలిగింది. నితీశ్ రాణా (57; 30 బంతుల్లో 7ఐ4, 3ఐ6) టాప్‌స్కోరర్.

గత మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చిన ప్రఫుల్ హింగేకు బదులుగా జట్టులోకొచ్చిన శ్రీలంక పేసర్ దిల్షాన్ మదుశంక.. తన దేశానికే చెందిన నిశాంక (8)ను వెనక్కి పంపి బౌలింగ్‌లో సన్‌రైజర్స్‌కు శుభారంభాన్నందించాడళ్ని. కానీ రెండో వికెట్ మాత్రం అంత తేలిగ్గా పడలేదు. 14 పరుగుల వద్ద ఔటయ్యే ప్రమాదం తప్పించుకున్న రాహుల్.. పవర్ ప్లే (59/1) తర్వాత జూలు విదిల్చాడు. నితీశ్ రాణా మరింతగా చెలరేగడంతో దిల్లీ స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. 27 బంతుల్లో నితీశ్ అర్ధసెంచరీ సాధించగా.. 9.1 ఓవర్లలో దిల్లీ స్కోరు 100 దాటింది. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని సకిబ్ హుస్సేన్ విడదీశాడు. భారీ షాట్‌కు ప్రయత్నించిన రాహుల్ (37; 23 బంతుల్లో 1ఐ4, 3ఐ6).. డీప్ స్క్వేర్ లెగ్‌లో అభిషేక్ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి ఓవర్లోనే మలింగ బౌలింగ్‌లో నితీశ్ నిష్క్రమించాడు. తర్వాతి బంతికే మిల్లర్ (0)ను మలింగ క్లీన్‌బౌల్డ్ చేయగా, 107 స్కోరు వద్దే 4 బంతుల వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయి దిల్లీ.. ఓటమి బాటలో సాగింది. ట్రిస్టన్ స్టబ్స్ (27; 16 బంతుల్లో 3ఐ4, 1ఐ6) కాసేపు నిలిచినా.. అతణ్ని స్లో డెలివరీతో మలింగ బోల్తా కొట్టించాడు. ఆపై సమీర్ రిజ్వి (41; 28 బంతుల్లో 2ఐ4, 2ఐ6) పోరాడినా ఫలితం లేకపోయింది.



**అభిషేక్ అదరహో..**

మొదట సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ మెరుపు శతకమే హైలైట్. ఎప్పుడు ఔటైపోతాడో అన్నట్లు ఆడే అతను.. ఈ మ్యాచ్‌లో భారీ షాట్లు ఆడుతూనే, వికెట్ ఇవ్వకుండా జాగ్రత్త వహించి చివరి వరకు అజేయంగా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో గత మ్యాచ్‌లో పిచ్ అనూహ్యంగా నెమ్మదించి, బౌలర్లకు సహకరించిన నేపథ్యంలో మంగళవారం సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ జాగ్రత్త పడింది. నిరుడు సన్‌రైజర్స్ భారీ స్కోర్లు సాధించిన అయిదో వికెట్‌ను ఈ మ్యాచ్‌కు ఎంపిక చేసుకుంది. అయితే సాయంత్రం కొన్ని చినుకులు పడటం.. వాతావరణం తేమగా ఉండటంతో మొదట్లో బౌలర్లే పైచేయి సాధించారు. కానీ నితీశ్ రాణా వేసిన అయిదో ఓవర్ నుంచి మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు తిరిగింది. అభిషేక్ రెండు, హెడ్ ఒక సిక్సర్‌తో చెలరేగడంతో ఈ ఓవర్లో 20 పరుగులు వచ్చాయి. పవర్ ప్లేలో సన్‌రైజర్స్ 67/0తో నిలిచింది. అభిషేక్, హెడ్ అడ్డదిడ్డంగా ఆడకుండా, చెత్త బంతులనే లక్ష్యంగా చేసుకోవడంతో దిల్లీకి వికెట్ దొరకడమే గగనమైంది. ఈ క్రమంలో అభిషేక్ 25 బంతుల్లో అర్ధసెంచరీ సాధించాడు. చివరికి కెప్టెన్ అక్షర్ పటేల్ వేసిన తొమ్మిదో ఓవర్లో దిల్లీకి బ్రేక్ దొరికింది. సిక్సర్ బాది జోరుమీదున్న హెడ్.. మరో భారీ షాట్‌కు ప్రయత్నించి డీప్ మిడ్ వికెట్లో రిజ్వి చేతికి చిక్కాడు. అయినా సన్‌రైజర్స్ 10 ఓవర్లలో 104/1తో పటిష్ట స్థితికి చేరుకుంది. అనంతరం అభిషేక్‌కు ఇషాన్ జతకలిశాడు. కుల్‌దీప్ 11వ ఓవర్‌ను లక్ష్యంగా చేసుకున్న వీళ్లిద్దరూ రెండేసి సిక్సర్లు, బౌండరీలతో 22 పరుగులు పిండుకున్నారు. 13 ఓవర్లకే సన్‌రైజర్స్ స్కోరు 150 పరుగులు దాటింది. 86 పరుగుల వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడిన అభిషేక్.. తర్వాత మరింతగా రెచ్చిపోయాడు. నితీశ్ రాణా బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాది శతకం పూర్తి చేశాడు. అభిషేక్ ఆడిన ఒక షాట్‌ను ఆపే ప్రయత్నంలో నితీశ్ చేతికి తగిలి ఇషాన్ రనౌటైనా.. సన్‌రైజర్స్ జోరు తగ్గలేదు. అభిషేక్, క్లాసెన్ పోటాపోటీగా బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డారు. సన్‌రైజర్స్ 18 ఓవర్లలో 216/2 పరుగులతో ఉండటంతో 250 పైచిలుకు స్కోరు ఖాయమనిపించింది. అయితే నటరాజన్ 19వ ఓవర్లో అద్భుతమైన బౌలింగ్‌తో 6 పరుగులే ఇచ్చాడు. కానీ ముకేశ్‌కుమార్ చివరి ఓవర్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 20 పరుగులు రావడంతో సన్‌రైజర్స్ స్కోరు 240 దాటింది.



# అలా చేయడం వల్లే సెంచరీ కొట్టా

దిల్లీ: పరిస్థితులకు తగినట్లు ఆడడం వల్లే తాను గుజరాత్‌పై సెంచరీ చేయగలిగానని ముంబయి ఇండియన్స్ బ్యాటర్ తిలక్ వర్మ అన్నాడు. అతడు అజేయ శతకం (101 నాటౌట్)తో ముంబయి విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. నాలుగు వరుస ఓటముల తర్వాత ముంబయికి దక్కిన విజయమది. తన ఇన్నింగ్స్ తనకు, జట్టుకు చాలా ముఖ్యమైందని తిలక్ చెప్పాడు. "నేను ఎక్కువ సమయం క్రీజులో గడపలేదన్న విషయం గత నాలుగైదు మ్యాచ్‌లుగా నా బుర్రలో మెదులుతూనే ఉంది. దాంతో క్రీజులో కాస్త సమయం గడిపి, జట్టు అవసరాలకు తగినట్లు ఆడాలనే లక్ష్యంతో బరిలోకి దిగా. ఎప్పుడు మేం అహ్మదాబాద్‌కు వచ్చినా మాకు నల్లమట్టి పిచ్ ఎదురవుతుంది. అది కాస్త మందకొడిగా ఉంటుంది. బంతి తక్కువ ఎత్తులో వస్తుండడంతో సర్దుబాటు చేసుకొని, నేరుగా ఆడాల్సివచ్చింది. బౌన్స్ ఎక్కువగా లేదు కాబట్టి స్టంప్స్ లైన్లో పడ్డ బంతులను అడ్డంగా ఆడడం రిస్క్‌తో కూడుకున్నది. అందుకే నేరుగా ఆడాలని నిర్ణయించుకున్నా. పిచ్‌ను బాగా అర్థం చేసుకున్నా. పరుగులు చేయగలిగినందుకు సంతోషంగా ఉంది" అని తిలక్ అన్నాడు. మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడాన్ని ఆస్వాదిస్తానని, కానీ ఏ స్థానంలో ఆడేందుకైనా సిద్ధమని అతడు చెప్పాడు.

# సారా అర్జున్ హారోస్కోప్ ఏం చెబుతోంది?



రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన సెన్సేషనల్ మూవీ -ధురంధర్ 2- ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన పార్ట్ 1కి మించి బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీని సృష్టిస్తూ సరికొత్త రికార్డుల దిశగా పయనిస్తోంది. ఫస్ట్ పార్ట్ రూ.1350 కోట్లు రాబడితే విడుదలైన అతి తక్కువ రోజుల్లోనే -ధురంధర్ 2- రూ.1658 కోట్లకు పైగా రాబట్టి సరికొత్త రికార్డును సృష్టించింది. పెయిడ్ ప్రీమియర్స్‌తో రికార్డుల మోతకు తెరలేపిన -ధురంధర్ 2- వరుసగా రికార్డుల్ని తన ఖాతాలో వేసుకుంటూ వెళు తోంది. -గల్లీ బాయ్- తరువాత వరుస ఫ్లాపుల్ని, డిజాస్టర్లని ఎదుర్కొన్న రణ్ వీర్ సింగ్ ఒక్కసారిగా -ధురంధర్- సీరీస్‌తో
టాక్ ఆఫ్ ది ఇండియాగా మారిపోయాడు. అంతే కాకుండా స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమాలకు ఈ సినిమా రోల్ మోడల్‌గా మారడంతో ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ పరిస్థితి ఏంటే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. దేశంలోని ప్రముఖులు అంతా ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తూ బెంచ్ మార్క్‌ని సెట్ చేశారని రణ్‌వీర్ సింగ్, దర్శకుడు ఆదిత్యధర్‌లని పొగడ్తలతో ముంచేస్తున్నారు. ప్రస్తుతం రికార్డు స్థాయి వసూళ్లతో వరుస రికార్డుల్ని తిరగరాస్తున్న -ధురంధర్ 2- రానున్న రోజుల్లో అన్ బ్రేకబుల్ రికార్డ్సని కూడా బ్రేక్ చేసి సంచలనం సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాతో ఒక్కసారిగా లైమ్ లైట్‌లోకి వచ్చేసిన తార సారా అర్జున్. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన సారాకు హీరోయిన్‌గా -ధురంధర్- ఫస్ట్ మూవీ. తొలి సినిమాతోనే వేల కోట్ల క్లబ్‌లో చేరిన హీరోయిన్‌గా సారా అర్జున్ సరికొత్త రికార్డుని సొంతం చేసుకుందని బాలీవుడ్, టాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ఈ సందర్భంగా నెట్టింట సారా అర్జున్‌కు సంబంధించిన హోరో స్కోప్ అంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది.

సారా బాలీవుడ్‌కు మరో ఐశ్వర్యరాయ్ కాబోతోందంటూ ప్రచారం చేస్తున్నారు. -బాద్రపంచ్ మహాపురుష్ యోగ, అనఫా యోగ, నల యోగ, ధన్ యోగ, పరాశరీ రాజ్ యోగ, బుధ్ ఆదిత్యమోగ, వేశియోగ..ఇవన్నీ సారా అర్జున్ జాతకంలో కలిసి ఉన్నాయని, ఇలా ఉండటం రేర్ అని, ఆ కారణం వల్లే సారాకు రాజయోగం పడుతోందని, రానున్న రోజుల్లో తను బాలీవుడ్‌కు మరో ఐశ్వర్యరాయ్‌గా నేమ్‌ని, ఫేమ్‌ని, పాపులారిటీని సొంతం చేసుకుంటుం దని అంటున్నారు. ఈ ప్రచారం ఏమోగానీ ఫస్ట్ మూవీతోనే వేల కోట్ల క్లబ్‌లో చేరిన హీరోయిన్‌గా రికార్డు సాధించిన సారా బాలీవుడ్‌కు మరో ఐశ్వర్యరాయ్ గా మారడం మాత్రం పక్కా.



మీనాక్షి చౌదరి బ్లాక్ టాప్ మరియు డెనిమ్ లుక్‌లో హాల్ చల్ చేస్తుంది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com